క్లుప్తంగా

డిసెంబర్ 15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు

కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్



క్రీడా సామగ్రిని చూపిస్తున్న కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ రాధాకృష్ణ తదితరులు

కొవ్వూరు: పదిహేనేళ్ల వయసు పైబడిన వారందరూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చని మునిసిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్ తెలిపారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల వివరాలు వెల్లడించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభమైందన్నారు. ఆసక్తి గల క్రీడాకరులు సమీప సచివాలయాల్లో గాని, ఆడుదాం ఆంధ్రా వెబ్‌సైట్‌లో గాని, 1902 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి గాని తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. తొలుత సచివాలయం స్థాయిలోను, తర్వాత మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పోటీలు జరుగుతాయన్నారు. డిసెంబర్ 15న ప్రారంభమయ్యే ఈ పోటీలు జనవరి 25 వరకూ కొనసాగుతాయని వివరించారు. పోటీల్లో విజేతలకు పతకాలతో పాటు ప్రైజ్ మనీ, సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామన్నారు. కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు అవసరమైన క్రీడా సామగ్రి ప్రభుత్వం నుంచి ఇప్పటికే పట్టణానికి చేరుకుందన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తామని కమిషనర్ శ్రీకాంత్ చెప్పారు. విలేకరుల సమావేశంలో మునిసిపల్ మేనేజర్ జి.రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY
'e' procurement tender notice
Notice no.KAUDA/ENG/2023-24/24, 25 dated 29.11.2023
Short Tender Notice no.KAUDA/ENG/2023-24/26 dated 29.11.2023
Online tenders (1st, 2nd and 4th Call) are invited through e-procurement platform for 08 works of value Rs.146.75 lakhs at beach park Kakinada. Bid Document is available at www.eprocurement.gov.in from 30.11.2023 10.00 AM, Cell :82611 58881
Vice Chairman
KAUDA, Kakinada

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ
ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీసు
ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, అట్లపాడు గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా నందు దేవాలయమునకు అభివృద్ధి పనులు చేయుటకు రూ.10.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.
ఇట్లు: మేనేజర్

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన



కొవ్వూరు మండలం పెనకనమెట్టలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత



సమిశ్రగూడెంలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

- పెనకనమెట్టలో మంత్రి తానేటి వనిత, సమిశ్రగూడెంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు గడప గడపకూ..

కొవ్వూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని పెనకనమెట్ట గ్రామంలోను, ధర్మవరంలో మిగిలిపోయిన ప్రాంతంలోనూ బుధవారం రాత్రి ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వెనువెంటనే అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆమె కోరారు. గత నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు బండి పట్టాభి రామారావు, వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, దొమ్మేరు సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, నాయకులు నల్లాకుల సత్యనారాయణ, పసలపూడి భూషణం, వరిగేటి సుధాకర్, పార్టీ పట్టణ శాఖ గౌరవాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, వరిగేటి నాగ మురళి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సొంతింటి భాగ్యం

నిడదవోలు రూరల్: పేదలకు సొంతింటి భాగ్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. బుధవారం ఐదో రోజు సమిశ్రగూడెం-1 సచివాలయం పరిధిలోని లోహియా నగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్న ప్రియాంక, వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిశ్రగూడెంలో ఒకే చోట 534 మందికి ఇళ్ల స్థలాలు అందించామన్నారు. వారిలో ఇప్పటికే 270 మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయడంతో వారి సొంతింటి కల సాకారమైందన్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రజలకు అవినీతి రహిత పాలన అందించామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు అంగర ఝాన్సీరాణి, ఉప సర్పంచ్ గజ్జరపు నవరజిని, వైఎస్సార్ సీపీ నాయకులు దేశాబత్తుల నాగు, వడల అంబేడ్కర్, గెద్దం రవీంద్ర, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రకాశరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సచివాలయాలతో పారదర్శక పాలన

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- ఖండవల్లిలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన



ఖండవల్లిలో రైతుభరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: సచివాలయ వ్యవస్థ వచ్చాక పరిపాలన ప్రజలకు చేరువ అయ్యిందని, అంతేగాకుండా పారదర్శకత పెరిగిందని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని ఖండవల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం లంకమాలపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడారు. ఇప్పటి వరకూ ఖండవల్లి గ్రామంలో రూ.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.50 కోట్ల మేర నేరు లబ్ధి చేకూర్చామని చెప్పారు. టీడీపీ పాలనలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావుతో పాటు ఆ పార్టీ నాయకులు మాఫియాగా తయారై మట్టిని, ఇసుకను అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వని పార్టీ తెలుగుదేశం అని విమర్శించారు. 2014 ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని అధికారం చేపట్టిన తెలుగుదేశం, జనసేన పార్టీలు రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేదని శ్రీనివాస్‌నాయుడు గుర్తు చేశారు. తాజాగా ఇప్పుడు మరోసారి పొత్తు పెట్టుకుని ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆ రెండు పార్టీలు ప్రజలకు ఏం మేలు చేస్తాయని ఆయన ప్రశ్నించారు.

390 మంది రైతులకు లీజు పట్టాలు

ఖండవల్లి గ్రామంలోని 141 ఎకరాల గోదావరి లంక భూములపై ఆ గ్రామంలోని 390 మంది రైతులకు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు లీజు పట్టాలు అందజేశారు. ఈ భూములను ఆయా రైతులు ఐదేళ్ల పాటు సాగు చేసుకునే హక్కును ప్రభుత్వం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా నిడదవోలు నియోజకవర్గంలో 1100 మంది రైతులకు లీజు భూములు ఇస్తున్నారు. ఒక్క పెరవలి మండలంలోనే 998 మంది రైతులకు లీజు పట్టాలు మంజూరు చేస్తున్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, తహసీల్దార్ టి. రాజరాజేశ్వరి, ఎంపీడీఓ రమేష్, ఏవో మేరీ కిరణ్, సర్పంచ్ పులిదిండి నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు కుసుమే సూరిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బొకే వెంకటేశ్వర్లు, పల్లేటి రవి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కందా వెంకన్న, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొట్టి రాంబాబు, చిన్నం సత్తిపండు పార్టీ నాయకులు బీరా శ్రీను, బీరా గోపి, దిడ్ల సంపత్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల కోసం గాలింపు

- ఎనిమిది ప్రత్యేక బృందాల ఏర్పాటు
- కొవ్వూరు డీఎస్పీ వర్మ వెల్లడి



పుల్లలపాడులో విలేకరులతో మాట్లాడుతున్న కొవ్వూరు డీఎస్పీ వర్మ

నల్లజర్ల: మండలంలోని పుల్లలపాడులో మంగళవారం రాత్రి తుపాకీతో దస్తావేజు లేఖరి కాట్రగడ్డ ప్రభాకరరావును హత్యచేసిన కేసులో నిందితులను అరెస్ట్ చేసేందుకు ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కొవ్వూరు డీఎస్పీ వర్మ వెల్లడించారు. బుధవారం ఆయన పుల్లలపాడులో మృతుని కుటుంబ సభ్యులు, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ తగాదాల కారణంగానే ఈ హత్య జరిగినట్లు భావిస్తున్నామన్నారు. కక్ష కట్టిన వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. అనంతరం గ్రామానికి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చారా? వస్తే ఏ వాహనంలో వచ్చారు? ఎంతమంది వచ్చారనే విషయాలను ఆయన స్థానికుల నుంచి తెలుసుకున్నారు. ఆ రోజు సాయంత్రం చీకటి పడే సమయంలో పెద్ద సైజు తెల్లకారు వచ్చిందని, దాంట్లోంచి ఒక వ్యక్తి దిగి ప్రభాకరరావు ఇంటి వైపు వెళ్లి కొద్దిసేపట్లోనే వెనుతిరిగినట్లు గ్రామస్తులు వివరించారు. సాధారణంగా ప్రభాకరరావు ఇంటికి రోజూ అదే సమయంలో ఎవరో ఒకరు వస్తుంటారని, అదే రీతిలో వచ్చి ఉంటారని అనుకున్నామన్నారు. బుల్లెట్ శబ్దం వచ్చినా అది దీపావళి టపాసుల మోతగా భావించినట్లు వివరించారు.

లెక్క చూడాలని వచ్చి..

హత్యకు గురైన ప్రభాకరరావు తన చాతుర్యంతో చాలాచోట్ల, చాలా సందర్భాల్లో నెగ్గుకు వచ్చారు. మంగళవారం సాయంత్రం 6.15 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన బాకీ పద్దు ఎంతో లెక్క చూడాలని అని చెప్పి, చివరకు ప్రభాకరరావును హతమార్చినట్లు మృతుని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ఉమ్మడి పశ్చిమ మహిళల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక



ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మహిళల సీనియర్ కబడ్డీ జట్టు

నల్లజర్ల: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మహిళల సీనియర్ కబడ్డీ జట్టుకు 12 మందిని ఎంపిక చేశారు. కర్నూల్ జిల్లా గొనెగండ్లలో డిసెంబర్ ఒకటో తేదీ నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై. శ్రీకాంత్ బుధవారం తెలిపారు.
ఈజట్టులో టి.రజిత, వి.లక్ష్మీప్రసన్న (ఇద్దరూ వైఎన్ కళాశాల, నర్సాపురం) ఎం.దేవిక, ఎస్.శిరీష.(ఇద్దరూ పెన్నాడ, డీఎన్ఆర్ కళాశాల భీమవరం) వై.గాయత్రీ (నల్లజర్ల.ప్రభుత్వ నర్సింగ్ కళాశాల. ఏలూరు) ఎం.అనూష(కృష్ణమ్మగూడెం,నల్లజర్ల. ఎస్ఆర్‌కే కళాశాల.) బి.సంధ్య.(ఆకివీడు.మేరీస్టెల్లా కళాశాల,విజయవాడ, బి.చిన్నారి (అనంతపల్లి.ఎస్ఆర్‌కే.కళాశాల.నల్లజర్ల)బీఆర్ఎన్ గౌతమి (విశాఖ.వాసవీ ఇంజినీరింగ్.టి.పి.గూడెం) కె.రాజశ్రీ(ఏలూరు.వాసవీ ఇంజనీరింగ్ కళాశాల.టీ.పి.గూడెం)11. కె.దివ్య.(ఏలూరుపాడు.శ్రీఆదిత్య, భీమవరం) కేఎల్ఎం మానస (తణుకు.వాసవీ ఇంజినీరింగ్ కళాశాల.టీ.పి.గూడెం.)

కమ్మని మామిడి.. తిందాం పదండి



కార్తిక మాసంలో మామిడి చెట్టు

పిఠాపురం: మార్చి నెల రాకుండానే మామిడి పండ్లు ఏమిటి అనుకుంటున్నారా..! అవును నిజమేనండి. కొత్తపల్లిలో యువ రైతు ఉల్లి సురేష్ తన పొలంలో మూడేళ్ల కిందట నాటిన మామిడి చెట్టు ఇప్పుడు కాపు కాస్తోంది. గత నెల రోజులుగా సుమారు 50 మామిడి పండ్లు కాసినట్లు సురేష్ తెలిపారు. ఇది పందిరి మామిడి రకానికి చెందిన చెట్టు అని వివరించారు.

మెడికల్ ఆఫీసర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

కాకినాడ క్రైం: నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. ఈ మేరకు డీఎంహెచ్ఓ డాక్టర్ నరసింహనాయక్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో 17 మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు. డిసెంబర్ 1న కాకినాడ డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కోనసీమ.ఏపీ.జీఓవీ.ఇన్, కాకినాడ.ఏపీ.జీఓవీ.ఇన్, ఈస్ట్‌గోదావరి.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

3 నుంచి గుంటూరులో అగ్రిటెక్-2023

రాజమహేంద్రవరం రూరల్: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 3, 4, 5 తేదీలలో గుంటూరు లాంలో అగ్రిటెక్-2023 నిర్వహిస్తామని రాజమహేంద్రవరం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నందకిశోర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై సదస్సు, ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విద్యాలయం ఉపకులపతి డా.ఆర్.శారదాజయలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, ఇతర మంత్రులు తదితరులు పాల్గొంటారన్నారు. తొలిరోజు ఆధునిక వ్యవసాయం సాంకేతికతపై సదస్సు, వ్యవసాయ విద్యా దినోత్సవం, అతిథుల సందేశం, వ్యవసాయ పరిశ్రమల నిధులతో నూతన ఆవిష్కరణలపై ముఖాముఖి, సాగులో డ్రోన్‌లు, రోబోలు- క్షేత్ర ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. రెండో రోజు లాభసాటి వ్యవసాయం కోసం నూతన పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల గురించి చర్చ, సాగు ఖర్చు తగ్గించి ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు తదితరాలపై శాస్త్రవేత్తల సందేశాలు ఉంటాయన్నారు. మూడో రోజు చిరుధాన్యాలు-సిరి మరియు పోషక ధాన్యాల గురించి వివరిస్తామన్నారు. అంతేకాకుండా వ్యవసాయంలో సాధించిన ప్రగతి, యాంత్రీకరణ, నూతన వంగడాలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

11, 12 తేదీల్లో జిల్లా స్థాయి కళాఉత్సవ్ పోటీలు

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరు డైట్ కళాశాలలో వచ్చే నెల 11, 12వ తేదీల్లో కళా ఉత్సవ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీవీ రమణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలకు అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ మోడల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల ప్లస్‌లలో 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు అర్హులన్నారు. గాత్రంలో సంగీతం, జానపదం, వాయిద్య సంగీతంలో వాయిద్య, మెలోడి, నాట్యంలో సంప్రదాయ, జానపద విభాగాల్లో పోటీలు డిసెంబర్ 11న ఉంటాయన్నారు. దృశ్య కళల్లో ద్విమితీయ, త్రిమితీయ, సంప్రదాయబద్ధ ఆట బొమ్మలు అండ్ ఆటలు, నాటిక (ఏకపాత్రాభినయం) విభాగాల పోటీలు 12న నిర్వహిస్తామన్నారు. ఒక విద్యాసంస్థ నుంచి ఒక్కొక్క కళా రూపంలో ఒక బాలుడు, ఒక బాలిక (విడివిడిగా) పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పాల్గొనే విద్యార్థులు అవసరమైన సామగ్రి తెచ్చుకోవాలన్నారు. పాఠశాల తరఫున పాల్గొనే వారి వివరాలను, పోటీ అంశాలను ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ, బొమ్మూరు ఈ-మెయిల్ gdieteg@gmail.comకు డిసెంబరు 8వ తేదీలోగా పంపి రిజిస్టర్ చేయించుకోవాలని రమణ తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు అధ్యాపకులు కె.గంగాధరరావు (94403 39416), ఎస్.బాలరాజు (89196 91293)ను సంప్రదించాలన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



FLAT FOR SALE
■ 30 లక్షలకే పూర్తి ఫైనాన్స్‌తో పెద్దాపురం సుధ కాలనీలో 3BHK Flat 1200 Sft. కార్ పార్కింగ్‌తో. వివరములకు సంప్రదించండి. ఫోన్: 94403 03936 [V- 2263]



■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6348]

BUSINESS OFFER



■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,క్రెడిట్‌వర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9311685170. [T-1258784]

GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 G [B-2490]



■ వెంటనే కావలెను. టెలీ కాలర్స్, సూపర్ వైజర్స్, B.Sc., కెమిస్ట్రీ, B.Com కంప్యూటర్స్, బి.టెక్, డిప్లొమా, ITI All, హెల్పర్స్, జీ॥ 20 to 45 వేలు రూం+భో. Cont: 9963994756 [R-213]

■ వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు గల యువకులు కావలెను. జీతం : 13500/- + ఫుడ్, రూమ్, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. ఫోన్ : 97046 37370, 99499 04532 [V-26457]

■ పెస్ట్ కంట్రోల్ సంస్థకు 35సం॥లోపు M/F మార్కెటింగ్ పర్సన్స్ & వర్కర్లు కావలెను. కొత్త వారికి ట్రైనింగ్ ఇవ్వబడును. కాకినాడ లోకల్ వారు సంప్ర॥ ✆ 9296708883, 9666047473 [O-192022]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221881]

■ రెయిన్‌బో కంపెనీలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు కావలెను 10th ఇంటర్ పాస్/ఫెయిల్ కమీషన్ ఇవ్వబడును. 2 వీలర్ కంపల్ సరీ Ph: 9398981980 [H-793500]

■ పైడా కాలేజి కాకినాడలో పని చేయుటకు అనుభవజ్ఞులైన కారు డ్రైవర్లు కావలెను. వివరాలకు ఫోన్ నెం. 9848739200 [HA-07160]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 18K ఫోన్ : 9640258899/ 9640468899 [H-793657]

■ Required 5 Marketing Executives Male salary 10K+Incentives. Contact: BVS Communications, Airtel Authorised Distributor, AVA Road, Rajahmundry. ✆ : 96763 28888 [R-6346]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221928]

■ విజయవాడలో ఇంటి దగ్గరేవుండి పేషెంట్స్‌లను / పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం ఉన్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561 [B-516]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... 15.12.2023 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ద్వారా [illegible]

ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఫోన్ నెం.: 93245 01231

1. [illegible] ... బకాయి మొత్తం : తేది.31-10-2023 నాటికి రూ.5,80,739.90 పై. మరియు ... తేది.31-10-2023 నాటికి రూ.3,87,887.31 పై. + [illegible] ... దస్తావేజు నెం. 4350/1997, తేది.19-07-1997 [illegible]
రిజర్వు ధర : రూ.21,15,000/- | ధరావత్తు (10%) : రూ.2,11,500/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.012311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్., IFSC Code UBIN0801232

తంగెళ్ళమూడి బ్రాంచ్, ఫోన్ నెం.: 90828 21731

2. [illegible] ... బకాయి మొత్తం : తేది.31-10-2023 నాటికి రూ.11,17,731.52 పై. + [illegible]
రిజర్వు ధర : రూ.22,50,000/- | ధరావత్తు (10%) : రూ.2,25000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.217311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తంగెళ్ళమూడి బ్రాంచ్. IFSC Code UBIN0821730

ఏలూరు (32940) బ్రాంచ్, ఫోన్ నెం.: 93721 32940,

3. [illegible] ... బకాయి మొత్తం : తేది.30-09-2023 నాటికి రూ.4,78,419.80 పై. + [illegible]
రిజర్వు ధర : రూ. 45,02,000/- | ధరావత్తు (10%) : రూ.4,50,200/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.329401980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు బ్రాంచ్, IFSC Code UBIN0532941

వి.పంగిడి బ్రాంచ్, ఫోన్ నెం.: 9372135450,

4. [illegible] ... బకాయి మొత్తం : తేది.30-09-2023 నాటికి రూ.46,01,502.20 పై. + [illegible]
రిజర్వు ధర : రూ.24,00,000/- | ధరావత్తు (10%) : రూ.2,40,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.354501980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వి.పంగిడి బ్రాంచ్, IFSC Code UBIN0535451

ఇ-వేలం తేది & సమయం : 15.12.2023 తేదీన మధ్యాహ్నం 12.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు
వేలం ముగిసే ముందు చివరి 10 ని॥ ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని॥లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది.14-12-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమిలేవు

[illegible] https://ibapi.in [illegible] www.unionbankofindia.co.in [illegible] ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

[illegible] 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద [illegible]

తేది : 29-11-2023, ప్రదేశం : ఏలూరు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వికలాంగుడికి ట్రై సైకిల్ అందజేత


మూడు చక్రాల వాహనం అందజేసిన మానవత సంస్థ ప్రతినిధులు

నల్లజర్ల: అనాథ, వికలాంగుడు అయిన ఆ భిక్షగాడు కొంతకాలంగా నల్లజర్ల పరిసర ప్రాంతాల్లో పాడైపోయిన మూడు చక్రాల వాహనంపై అతి కష్టంమీద ఇంటింటికీ తిరుగుతూ భిక్షాటన చేస్తూ పొట్ట పోసుకుంటున్నాడు. అతను భిక్షాటన చేస్తున్న వాహనం టైర్లు కూడా సరిగా లేవు. వాటిని చేతులతో గెంటుతూ బిచ్చమెత్తుకుంటున్నాడు. ఈ క్రమంలో అతడి చేతులు కూడా పుండ్లు పడిపోయాయి. విషయం గమనించిన మానవత స్వచ్ఛంద సంస్థ మండలశాఖ అతడికి రూ.12,300 వ్యయంతో కొత్త మూడు చక్రాల వాహనాన్ని కొనుగోలు చేసి బుధవారం అందజేసింది. అలాగే ఆ భిక్షగాడికి కొత్త దుస్తులు కూడా అందించింది. కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకట సూర్యనారాయణ, ఐడీవీ అప్పారావు, భోగవల్లి వెంకట సుబ్బారావు, గుత్తికొండ ప్రసాద్, నందం రాజేంద్రప్రసాద్, ఉప్పాడ కామేశ్వరరావు, గుండు త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

నవరత్న పథకాలతో ఇంటింటికీ లబ్ధి

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్


నల్లజర్లలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


గౌరీపట్నంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న దేవరపల్లి ఎంపీపీ దుర్గారావు


నిడదవోలు ఎన్టీఆర్ కాలనీలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ

నల్లజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్న పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వివిధ ప్రాంతాల్లో ఉద్యమంలా సాగుతోంది. గత నాలుగున్నరేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును, జరిగిన అభివృద్ధిని వైఎస్సార్ సీపీ శ్రేణులు, ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరిస్తున్నాయి.

నల్లజర్లలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్ అధ్యక్షత వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే తలారి ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లి జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు మేణ్ని వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ఆరుగొల్లు మణి, అచ్యుత శివాజీ, పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, తహసీల్దార్ కిశోర్‌కుమార్, ఈఓపీఆర్డీ సింహాద్రి, పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

దేవరపల్లి: గౌరీపట్నం-1 గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రాయి అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ప్రసంగించారు. అనంతరం సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్ ప్లే బోర్డును, వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎంపీపీ ఆవిష్కరించారు. గ్రామంలో బుధవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సొసైటీ అధ్యక్షుడు జి.అచ్యుతరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కుసులూరి వెంకట సతీష్, ఎంపీటీసీ సభ్యురాలు ఆరేపల్లి వాణి, కొమ్మర నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ ప్రభాకరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలు: పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు బుక్‌లెట్ అందించి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో జేసీసీ కన్వీనర్ షేక్ ఛాన్‌బాషా, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగంటి కృపానందం, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


నిడదవోలు మండలం పందలపర్రులో డిస్ ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న పల్లారావు, సూరిబాబు


ఉండ్రాజవరంలో డిస్ ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

నిడదవోలు రూరల్: పందలపర్రు గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించాయి. పందలపర్రులో రూ.29.23 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.3.97 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన సమాచార బోర్డులను ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ పులుమంతుల నాగదుర్గ ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలోని తటస్థ ఓటర్లను కలిసి రాష్ట్రానికి సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తర్వాత పార్టీ ప్రధాన నాయకుల ఇళ్ల వద్ద వైఎస్సార్ సీపీ జెండాలను ఎగురవేశారు. చివరన సహపంక్తి భోజనం చేసి పల్లె నిద్ర చేశారు. మాజీ ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, కాలాబత్తుల సుజాత, సొసైటీ అధ్యక్షుడు శీలంశెట్టి సూర్యనారాయణ, యాళ్ల రామారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం సచివాలయం-1 వద్ద సర్పంచ్ మెండే వెంకట్రావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డును జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, మెండే వెంకట్రావు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ పతాకాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థ రాజు, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, కరికాల బత్తుల కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల మంగాదేవి శ్రీనివాసు, మాచేటి ఆనందరావు, చదలవాడ సురేష్, రేవాడి ఎల్లారావు, షేక్ షాజహాన్ పాల్గొన్నారు.

విగ్రహాన్ని తొలగించాలంటూ మహిళల నిరసన

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రులోని వివాదాస్పద స్థలంలో అనుమతి లేకుండా ప్రతిష్ఠించిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించాలనే డిమాండ్‌తో ఆ గ్రామంలోని ఒక సామాజికవర్గ మహిళలు బుధవారం నిరసనకు దిగారు. ఇటీవల మరో సామాజిక వర్గానికి చెందిన మహిళలు ఆదివారం అర్ధరాత్రి వివాదాస్పద స్థలంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ విగ్రహం తొలగింపునకు అధికారులు చేసిన ప్రయత్నాలను మహిళలు అడ్డుకున్నారు. దాంతో ఎస్పీ, ఆర్డీవో వంటి ఉన్నతాధికారులు వారికి నచ్చజెప్పి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఆ ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. కాగా బుధవారం మరో సామాజిక వర్గ మహిళలు విగ్రహాన్ని తొలగించాల్సిందే అంటూ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్రోల్ బాటిల్స్‌తో నిరసన చేపట్టారు. ఆ స్థలం నుంచి విగ్రహాన్ని తొలగించాల్సిందే అంటూ తర్వాత వారు గ్రామ ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. నిడదవోలు సీఐ కె.వెంకటేశ్వరరావు, అధికారులు ఆందోళనకు దిగిన మహిళలతో మాట్లాడారు. విషయం కలెక్టర్ పరిశీలనలో ఉందని, కలెక్టర్ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని వారికి సర్ది చెప్పి పంపించారు.

నియామక పత్రాల అందజేత


అంగన్‌వాడీ సహాయకులకు నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు : అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలో ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లు, 11 మంది అంగన్‌వాడీ సహాయకులకు ఆయన నియామకపత్రాలు అందజేశారు.

నిడదవోలు పట్టణంలో సీసీ కెమెరాలు



మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన సభ్యులు (అంతర చిత్రం) మాట్లాడుతున్న చైర్మన్ ఆదినారాయణ

- ఎన్ఆర్ఐ తోడ్పాటులో అన్ని వార్డుల్లో ఏర్పాటు
- త్వరలోనే పనుల ప్రారంభం
- మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ
- కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాల్లో 17 అంశాల ఆమోదం

నిడదవోలు: పట్టణంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలు బుధవారం చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. రెండు సమావేశాల్లోని అజెండాల్లో ప్రతిపాదించిన 17 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడారు. నిడదవోలు–చాగల్లు ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున అవసరమైన ప్రాంతాల్లో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రవాస భారతీయుడొకరు ముందుకొచ్చారని, త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామన్నారు. కౌన్సిలర్ ఎస్‌కే వజీరుద్దీన్ మాట్లాడుతూ వైఎస్సార్ నగర్‌లో యువత మోటార్ సైకిళ్ల రేసింగ్‌లు చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. విపక్ష కౌన్సిలర్ గారింకి నాగేశ్వరరావు మాట్లాడుతూ తన వార్డులోని డ్రైన్లలో పూడిక తీయడం లేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

కౌన్సిల్ ఆమోదించిన ప్రధానాంశాలు

భవన నిర్మాణ అనుమతులకు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డీపీఎంఎస్ పోర్టల్ నిర్వహణకు సాఫ్ట్‌టెక్ ఇంజినీర్స్ ఏజెన్సీకి చెల్లించాల్సిన రూ.4.77 లక్షలను మునిసిపల్ సాధారణ నిధుల నుంచి మంజూరు చేసేందుకు కౌన్సిల్ ఆమోదించింది. పట్టణంలోని పెద్ద మసీదు నుంచి గణపతి సెంటర్ వరకూ డ్రైన్ నిర్మాణానికి సాధారణ నిధులు రూ.24.65 లక్షలు మంజూరు చేశారు. అలాగే 24 వార్డు ఎస్టీ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేశారు. 25వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరు చేస్తూ కౌన్సిల్ ఆమోదించింది. వైస్ చైర్ పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కమిషనర్ కేవీ పద్మావతి పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం అందజేత


ప్రక్కిలంకలో వైఎస్సార్ బీమా చెక్కు అందిస్తున్న దృశ్యం

తాళ్లపూడి: మండలంలోని ప్రక్కిలంకకు చెందిన నంద్యాల అరుణ్‌కుమార్ ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.లక్ష మంజూరైంది. మట్టి ఖర్చులకు తక్షణ సహాయం కింద బుధవారం రూ.10 వేలు అందజేశారు. పంచాయతీ సర్పంచ్ యాళ్ల స్వప్న సూచన మేరకు వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ల బాబూరావు చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి ఈ మొత్తాన్ని అందించారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని హుండీ ఆదాయం రూ.2.93 లక్షలు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు, కమిటీ సభ్యులు, భక్తులు

పెరవలి: మండలంలోని అన్నవరప్పాడు వేంకటేశ్వరస్వామి వారి హుండీని బుధవారం అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో తెరిచి లెక్కించారు. ప్రధాన హుండీతో పాటు ఉప ఆలయాల హుండీలా ద్వారా 34 రోజులకు రూ.2.93 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ మీసాల రాధాకృష్ణ తెలిపారు. హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తీపర్రు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి ఎం.రామయ్య, పంతం చిన్న, పులపర్తి నాగరాజు, పంతం నాగేశ్వరరావు, యాళ్లబండి శ్రీనివాస్, కోటిపల్లి గంగన్న, ఓసూరి బాల నాగేశ్వరరావు, గుత్తుల మహాలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

ఎకరానికి 38 బస్తాల దిగుబడి

తాళ్లపూడి: మండలంలోని పైడిమెట్ట గ్రామంలో సాగుచేసిన పీఎల్‌ఏ- 1100 అనే వరి వంగడానికి బుధవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. కౌలు రైతులు గంధం గంగాధర్, చాదరాసి రాజు సాగు చేస్తున్న పొలంలో పంట కోత ప్రయోగం చేయగా సగటున ఎకరాకు దిగుబడి 38 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చినట్టు ఏఎస్వో జోడాల వెంకటేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు శ్యామ్‌ప్రసాద్, సుధీర్‌బాబు, ఇన్సూరెన్స్ ప్రతినిధి పోసిబాబు పాల్గొన్నారు.

यूनियन बैंक — Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఋణ వసూలు శాఖ, డి.నెం.9-15-1/1, వెంకట రమణ షాపింగ్ కాంప్లెక్స్, లక్ష్మీ నారాయణ థియేటర్ దగ్గర, తాడేపల్లిగూడెం-534102. ఫోన్ : 08818-225625, ఇ-మెయిల్ : arb.tadepalligudem@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) తో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు

[illegible] www.mstcecommerce.com [illegible] తేది.15-12-2023 న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

1. ఋణగ్రహీతలు : మెస్సర్స్ జలదుర్గా టింబర్ డిపో, ప్రొప్రైటర్ : సింహాద్రి రామ కిషోర్, డి.నెం.15-137/1, ఆర్ ఎస్ నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, [illegible]
బకాయి మొత్తం : రూ.28,48,041.05/- + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర: రూ.12,35,000/- ధరావత్తు: రూ.1,23,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.15,000/-

2. ఋణగ్రహీత : 1) శ్రీమతి విజయలక్ష్మి మహంతి, భర్త : శ్రీధర్ మహంతి, 6-4, జగన్నాథపురం రోడ్డు, నల్లజర్ల - 534112, ప.గో.జిల్లా. 2) శ్రీ శ్రీధర్ మహంతి, తండ్రి : సత్యనారాయణ, జగన్నాథపురం రోడ్డు, నల్లజర్ల - 534112, ప.గో.జిల్లా.
బకాయిమొత్తం: రూ.29,53,733.54 పై. + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర: రూ.17,00,000/- ధరావత్తు: రూ.1,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.17,000/-

3. [illegible] బకాయి మొత్తం: రూ.40,51,761/- [illegible]
రిజర్వు ధర: రూ.26,10,000/- ధరావత్తు: రూ.2,61,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.26,000/-

4. [illegible] బకాయి మొత్తం: రూ.40,38,921/- [illegible]
రిజర్వు ధర: రూ.24,47,000/- ధరావత్తు: రూ.2,44,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

5. [illegible] బకాయి మొత్తం: రూ.23,97,126/- [illegible]
రిజర్వు ధర: రూ.18,50,000/- ధరావత్తు: రూ.1,85,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.19,000/-

6. [illegible] బకాయి మొత్తం: రూ.34,86,884.48 [illegible]
రిజర్వు ధర: రూ.26,78,000/- ధరావత్తు: రూ.2,67,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.27,000/-

7. [illegible] బకాయి మొత్తం: రూ.28,85,410.17 [illegible]
రిజర్వు ధర: రూ.6,75,000/- ధరావత్తు: రూ.67,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.7,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.45,36,000/- ధరావత్తు: రూ.4,53,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.46,000/-

8. [illegible] బకాయి మొత్తం: రూ.47,34,615.70 [illegible]
రిజర్వు ధర: రూ.55,00,000/- ధరావత్తు: రూ.5,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.55,000/-

9. [illegible] బకాయి మొత్తం: రూ.21,79,753.67 [illegible]
రిజర్వు ధర: రూ.23,90,000/- ధరావత్తు: రూ.2,39,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.24,000/-

10. [illegible] బకాయి మొత్తం: రూ.39,96,643.61 [illegible]
రిజర్వు ధర: రూ.50,82,150/- ధరావత్తు: రూ.5,08,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.51,000/-

11. [illegible] బకాయి మొత్తం: రూ.90,27,780.92 [illegible]
రిజర్వు ధర: రూ.1,16,29,700/- ధరావత్తు: రూ.11,63,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

12. [illegible] బకాయి మొత్తం: రూ.26,19,058.41 [illegible]
రిజర్వు ధర: రూ.21,73,000/- ధరావత్తు: రూ.2,17,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.22,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.6,26,000/- ధరావత్తు: రూ.62,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.7,000/-

13. [illegible] బకాయి మొత్తం : రూ.7,10,31,227.34 [illegible]
రిజర్వు ధర: రూ.4,82,000/- ధరావత్తు : రూ.48,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఆస్తి నెం.2 [illegible] రిజర్వు ధర: రూ.4,53,000/- ధరావత్తు : రూ.45,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఆస్తి నెం.3 [illegible] రిజర్వు ధర: రూ.9,56,000/- ధరావత్తు : రూ.95,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఆస్తి నెం.4 [illegible] రిజర్వు ధర: రూ.9,21,000/- ధరావత్తు : రూ.92,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఆస్తి నెం.5 [illegible] రిజర్వు ధర: రూ.3,70,000/- ధరావత్తు : రూ.37,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఆస్తి నెం.6 [illegible] రిజర్వు ధర: రూ.5,57,000/- ధరావత్తు : రూ.55,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible] రిజర్వు ధర: రూ.5,72,000/- ధరావత్తు : రూ.57,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible] రిజర్వు ధర: రూ.5,81,000/- ధరావత్తు : రూ.58,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible] రిజర్వు ధర: రూ.4,62,000/- ధరావత్తు : రూ.46,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible] రిజర్వు ధర: రూ.5,28,000/- ధరావత్తు : రూ.52,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible] రిజర్వు ధర: రూ.9,80,000/- ధరావత్తు : రూ.98,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible] రిజర్వు ధర: రూ.7,40,000/- ధరావత్తు : రూ.74,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఆస్తి నెం.14 [illegible] రిజర్వు ధర: రూ.8,46,000/- ధరావత్తు : రూ.84,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 15.12.2023 మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో) ధరావత్తు సమర్పణ : తేది.14.12.2023 సా॥ 4.00 గం॥ల వరకు

[illegible] https://www.ibapi.in, www.mstcecommerce.com [illegible] www.unionbankofindia.co.in [illegible] మొబైల్ నెం.08818-225625, ఇ-మెయిల్ : arb.tadepalligudem@unionbankofindia.bank వద్ద సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) ననుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు [illegible]

తేది : 29.11.2023, ప్రదేశం : తాడేపల్లిగూడెం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, తాడేపల్లిగూడెం-534102